# ఈనాడు విద్యార్థులకు జాతీయతా భావము, వ్యక్తిగతశీలము రెండూ అవసరము

**ఆస్తికబుద్ధి పోయె మరియాదల ధర్మము రూపుమాసె బల్**
**నాస్తికబుద్ధి హెచ్చె గురువన్నను శ్రద్ధయుపోయె భక్తికిన్**
**స్వస్తి సనాతనప్రభకు స్వస్తివచించెడి కాలమయ్యెడిన్**
**నిస్తుల గౌరవాదరణ నేలకు కూలుచువచ్చె విద్యలో**

ప్రేమస్వరూపులారా!

'నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహవిద్యతే'. లోకములో విద్యకు మించిన వస్తువు యెందును కానరాదు. స్థూలజగత్తుకు, జీవలోకానికి, మానసికసీమకు, సాంఘిక జీవితానికి మూలమై ఆధారమైన నిత్యసత్యముగావుండిన, పవిత్రమైన దివ్యత్వానికి ప్రత్యక్షస్వరూపమే విద్య. దివ్య మానవతత్వాన్ని విద్యాదర్పణములో చూడటానికి వీలవుతుంది. సృష్టికే రూపురేఖలుదిద్దే, కాలాతీతమైన అనగా అన్నికాలములకు వర్తించే నిత్యసత్యాన్ని నిరూపించినదే విద్య. దివ్యత్వాన్ని గుర్తించిన మానవుడు సృష్టితో, సమాజముతో, మానవునియందున్న దివ్యశక్తులతో సన్నిహిత సంబంధబాంధవ్యమును కూర్చుకొనుటకెంతైనా అవకాశము వుంటుంది. సృష్టిచే బంధించబడక, సృష్టినే పరిపాలనచేసే శక్తిసామర్థ్యములను విద్యాతత్త్వముద్వారా అనుభవించటానికి అవకాశముంటున్నది. అట్టి దివ్య మనస్తత్వమునుండియే సచ్చిదానందము ఆవిర్భవిస్తుంది.

**యావత్ మానవజాతి ఒకే ఈశ్వరకుటుంబముగా నిరూపించునదే విద్య**

ఈనాటి విద్య ప్రకృతినుండి ప్రారంభమై ఆత్మలో నిష్క్రమించటంమాత్రమే

sri sathyasaivachanamrutam

తెలుపగలుగుచున్నది. అదికాదు, నిజమైన విద్యయొక్క ప్రతిష్టత. ఆత్మనుండి ప్రకృతియందు ప్రవేశించటమే ప్రధానమైన లక్ష్యమని నిరూపిస్తుంది. జగత్తునందున్న యావత్ మానవజాతి ఒక్క ఈశ్వర కుటుంబముగా నిరూపింపచేసినదే విద్య. సమాజమునందున్న దివ్యత్వాన్ని వ్యక్తిద్వారానే అభివ్యక్తము గావించవలసివస్తుంది. వ్యక్తివల్లనే దివ్యత్వమును, పవిత్రమును అనుకూలము గావించుకోవలసివస్తుంది. అయితే, యీనాటి విద్యలు కేవలము పట్టములు అందుకోటంతో సమాప్తి అవుతున్నవి. తాను ఆర్జించిన విద్యయొక్క తత్త్వాన్ని జీవితములో సమన్వయము గావించుకొని, సంరక్షించుకొని మానవునికి సరైన ఆహ్లాదమును అందించటానికి అవకాశమునందించినదే విద్య. మనము సమాజమునందే పుట్టి, సమాజమునందే పెరిగి, సమాజమునందే అంత్యమొందుతున్నాము. కనుక సమాజముయొక్క క్షేమమును, సమాజముయొక్క బాధ్యతను మనయొక్క బాధ్యతగా భావించటము అత్యవసరము, విద్యాసంస్థయందు.

ఈనాటి విద్యయొక్క ప్రమాణము కేవలము భోగభాగ్యములకే పరిమితమైనది. వీటికొరకే యీ దివ్యవిద్యను దుర్వినియోగము గావించుకుంటున్నాము. ఈనాటి విద్య కేవలము కొన్నివిధములైన తెలివితేటలను మాత్రమే పెంచుచున్నవిగాని గుణమును యేమాత్రము అభివృద్ధి గావించుటలేదు. ఈ భోగభాగ్యముల దృష్టిచేతనే అనాదికాలమునుండి సమాజము దివ్యత్వాన్ని పొందలేకపోవుచున్నది. మానవత్వముయొక్క దివ్యత్వాన్ని గుర్తింపజేసే పవిత్రత గురుకులములయందే మనకు కనుపించుచున్నది. గురుకులమునందు విద్యను అభ్యసించి గృహస్థాశ్రమములో ప్రవేశించుటకు పూర్వము శ్రేయోభిలాషులైన గురువులు పిల్లలను దగ్గరకు చేర్చి వారికి హితోపదేశములుచేసే సమావేశమునే 'స్నాతకోత్సవము' అన్నారు. దానినే యీనాడు convocation అనే పేరుతో మనము అనుభవిస్తున్నాము.

**వినయ విధేయతలు, సహనసానుభూతులు, త్యాగము, ఇంద్రియ నిగ్రహము ఇవియే విద్యయొక్క విశిష్టతను నిరూపించే గుణములు**

విద్య అనగా పదములకు అర్థమును బోధించటము కానేరదు. పాఠశాలయందు,

srisathyasaivachanamrutam

విద్యాసంస్థలయందు ఆర్జించిన జ్ఞానమును సమాజములో వినియోగపరచి, తోటిమానవునకు సరియైన మార్గము నిరూపింపచేయాలి. నిజమైన విద్యావంతుడు నిజమైన విద్యార్థులుకూడిన ప్రదేశము ప్రశాంతమైన, భద్రమైన వాతావరణముతో తులతూగాలి. ఈనాటి విద్యార్థులు పాషాణ హృదయులుగా మారిపోతున్నారు. ఇది విద్యయెక్క లక్షణము కానేకాదు. వినయము, విధేయత, సానుభూతి, సహనము, త్యాగము, యింద్రియనిగ్రహము యివి విద్యయెక్క విశిష్టతను నిరూపించే గుణములు.

**విజ్ఞానముతోబాటు వివేకముకూడను మానవునకు అత్యవసరము**

ఈనాడు సాంకేతిక విజ్ఞానశాస్త్రము పెరుగుతూవచ్చింది. కానీ, యిది విచ్ఛిన్న మార్గములో ప్రయాణమవుతున్నది. మానవత్వాన్ని దినదినమునకు దిగజార్చుచున్నది. ఈనాడు అనేకమంది మేధావంతులు, విజ్ఞానవంతులు వుంటున్నారు. విజ్ఞానముండినంతమాత్రమున ప్రయోజనములేదు. దానిని సద్వినియోగముచేసే వివేకముకూడను అత్యవసరము. వివేకములేని విజ్ఞానము, విచక్షణలేని మానవత్వము, మాధుర్యములేని సంగీతము, కృతజ్ఞతలేని స్నేహము, నీతినిజాయతీలేని సమాజము ప్రజామన్ననలను అందుకొనలేవు. కనుక విజ్ఞానముతోపాటు వివేకముకూడను మానవునకు అత్యవసరము. యీ వివేకమునకు వినయము చాలా అవసరము. 'విద్యయొసగును వినయంబు' అని. యీనాడు శాస్త్రజ్ఞులు అనేక విధములైన అద్భుత విజయాలను సాధిస్తున్నారు. ప్లాస్టిక్సు, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్సులో ఊహాతీతమైన అద్భుత విజయాలను సాధిస్తున్నారు. అణుశక్తితో, అంతరిక్షయానముతో మానవునకు ఆశ్చర్యమును కల్పించే అద్భుతమైన విషయాలను పరిశోధిస్తున్నారు. అంతరిక్షయానములోపల అనేక రకములైన విజయాన్ని సాధిస్తున్నారు. ఈ విధముగా మనము విచారణచేసినప్పుడు విజ్ఞానశాస్త్రమనేది విరివిగా అభివృద్ధి చెందుతున్నది. మరొకవైపు చూచిన రాజకీయ, ఆర్థిక కల్లోలములు, దేశీయ జాతీయ కులమత భేదములు. దీనికి తోడు ప్రాంతీయ దురభిమానములు, విద్యార్థుల ఆందోళనలు విచ్ఛిన్నమార్గములో పెచ్చు పెరిగి ప్రపంచమంతయు విచ్చలవిడిగా సంచారము చేయుచున్నవి. వీటన్నిటికి



sri sathyasai vachanamrutam

మూలకారణమేమిటి? ఒకవైపున శాస్త్రజ్ఞానము విరివిగా పెరడటము, మరొకవైపున లేనిపోని భయభ్రాంతులతో ప్రపంచము అల్లకల్లోలము గావటము, యీ పరస్పర విరుద్ధమైన పరిస్థితికి మూలకారణమేమిటి?

**మానవునియందు పశుత్వము శేషించియుండటమే దుర్గుణములు, దురాచారములు మరియు క్రూరత్వమునకు మూలకారణము**

ఈనాడు విజ్ఞానము యెంత పెరుగుతున్నదో దీనితోబాటు అజ్ఞానముకూడను అంతగా పెరుగుతున్నది. జ్ఞానము యెంత అభివృద్ధి అవుతుందో, అజ్ఞానముకూడా అంతగా పెరిగి దానికి అనుసరిస్తున్నది. ఈ జ్ఞానాజ్ఞానములయొక్క సంయోగమునకు కారణమేమిటి? నైతికంగా, ధార్మికముగా ఉచ్ఛస్థితిలో ఉండవలసిన మానవుని హృదయము క్రూరంగా మారిపోవుటకు మూలకారణమేమిటి? పూర్వపు అనుభూతులకంటె యీనాటి అనుభూతులు మరింత విచిత్రమైన మార్గమును అనుసరిస్తూవున్నవి. మానవునియందు పూర్వముకంటె యీనాడు దుర్గుణములు, దురాచారములు, క్రూరత్వముకూడను అధికమవుతూ వస్తున్నవి. దీనికి కారణము లోతుగా చూచి విచారించిన, మానవునియందు పశుత్వము శేషించివుండటమే దీనికి మూలకారణము. మానవజాతి చరిత్రలో సుమారు 5,500 సంవత్సరములలో 15 వేల యుద్ధములు జరిగాయి. యేమిటి దీనికి కారణం? ఈనాటికికూడను యీ యుద్ధభయము మానవునియందు యేమాత్రంకూడను పోలేదు. ఈ యుద్ధములచేతనే మానవత్వములోవుండిన విశిష్టమైన అభిరుచి దినదినమునకు క్షీణించిపోతున్నది. ఈ యుద్ధములవలన మానవజాతిలో జీవితమంటే విలువలేకుండా పోతున్నది. ఏ నిముషము యెప్పుడు, యేక్షణమో, యేపరిస్థితులయందు జీవితాన్ని వదలవలసి వస్తుందో అనే భయభ్రాంతులచేత తన జీవిత ప్రమాణము తగ్గిపోతుంది. క్రమక్రమేణా మానవుడు ఒక విధమైన భయభ్రాంతులతో కుమిలిపోతున్నాడు. నిజముగా మానవునియొక్క జీవితములో విసుగుపుట్టటానికి కారణము యుద్ధములే! కేవలము అంతర్యుద్ధములేకాదు, బహిర్యుద్ధములేకాదు చుట్టూ పరిస్థితులయొక్క ప్రభావముకూడను యుద్ధభయముగా పరిణమిస్తూ వుంటున్నది.

srisathyasaivachanamrutam

**స్వార్థ, స్వప్రయోజనములు ఉండినంతవరకు మానవుడు సమాజములో ఆనందముగా జీవించలేడు**

దినదినమునకు మానవునియొక్క బుద్ధిస్వార్థమైన రూపాన్ని ధరిస్తూ వుంటున్నది. ఈ స్వార్థము, స్వప్రయోజనము వుండినంతవరకు మానవుడు సమాజములో ఆనందాన్ని అందుకోలేడు. అందించలేడు. ఒక సినిమాకు వెళ్లాలంటే మొదటి సీటు నాకేచిక్కాలి అనే స్వార్థముతో భ్రమిస్తున్నాడు, మానవుడు. బస్సులోపల, క్యూలోపలకూడను మొదటి సీటు నాకే లభించాలని ఆశిస్తున్నాడు. ఒక గ్రూపుఫోటో తీసుకుంటే ఆ ఫోటోలోపల 'యితరులు యేవిధముగా వుండినా ఫరవాలేదు, నా రూపము యెక్కడ?' అని తన రూపాన్నే దృష్టిలో పెట్టుకుంటున్నాడు. పరీక్షా ఫలితములు దినపత్రికలోపల కొన్నివేల నంబర్లంతా వస్తుంటాయి. ఆ పేపరు చూస్తే యెక్కడ చూచినా నెంబర్లుగానే కనిపిస్తుంది. ఇంతమంది ప్యాస్ అయినారు కదా అనే ఆనందము యీ వ్యక్తిలో యేమాత్రము ఆవిర్భవించదు. ఇందులో నా నెంబరు యెక్కడ అనే దానిని మాత్రమే దృష్టిలో పెట్టుకుంటాడు. యీ విధముగా స్వార్థముచేత పరార్థమును, సమాజమును యేమాత్రముకూడను గుర్తించటానికి ప్రయత్నించటంలేదు. స్వార్థములేక మానవుడు ఒక్కడుగైనా ముందుకు వేయటంలేదు. ఏది చూసినా, యేది చెప్పినా, యేది తలచినా, యేది అనుభవించినప్పటికి తన స్వార్థమునే దృష్టిలో వుంచుకుంటున్నాడు. ఇటువంటి స్వార్థము విద్యార్థులయందు పూర్తిగా నశించిపోవాలి. ఈ విశాలమైన ప్రపంచములో విశాలమైన భావాల్ని మనము పెంచుకోవాలి. అందుకు విరుద్ధంగా దినదినమునకు సంకుచితమైన భావాలను విద్యార్థులు అభివృద్ధిపరచుకుంటున్నారు. ఇది విద్యయొక్క విశిష్టత కానేకాదు. కారణమేమనగా అధునిక విద్యలోవుండిన లోపములు యీవిధమైన మార్పును కలిగిస్తున్నవి.

**విద్యార్థులుగా ప్రవేశించి విషయార్థులుగా మారిపోతున్నారు**

పూర్వము విద్యార్థులు తక్కువగా వుండేవారు. విద్యాబోధన అధికముగా వుండేది. ఈనాడు విద్యార్థులు అధికము, బోధనలు తక్కువ. ప్రతి ఒక్కరు పట్టభద్రులుగా రూపొందాలని ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులుగా కళాశాలలలో ప్రవేశిస్తున్నారు,

sri sathyasai vahamrutam

విషయార్థులుగా మారిపోతున్నారు. ఈనాడు విద్యయందు పవిత్రత యేమాత్రము కనుపించటంలేదు. విద్యార్థులయొక్క మనసు క్షణమైనకూడను స్థిరముగా వుండుటలేదు. ఈ చంచలత్వముతోకూడిన మనసుతో విద్యనభ్యసించటానికి కృషి సల్పటం చాలా కష్టంగావుంటుంది. దీనికి తగినట్టుగా ప్రభుత్వముకూడను తగిన ఉత్సాహ ప్రోత్సహము లందించటంలేదు. భారతదేశము స్వాతంత్ర్యమును పొందిన సమయమునందు నిరక్షరాస్యులు ముప్పైకోట్లు వుండేటువంటివారు. స్వాతంత్రము వచ్చిన తరువాత 1982-83 లోపల నలభైనాల్గుకోట్లు విద్యలేనివారు పెరిగిపోయారు. ఈ నిరక్షరాస్యులసంఖ్య దినదినమునకు పెరిగిపోవుచున్నదేగాని తరగటంలేదు. ఇదే విధముగా పెరిగిపోతూవచ్చిన 2000 సంవత్సరమునకు యాభైకోట్లుగా పెరగటానికి అవకాశముంటుండాది. విద్యార్థులు పెరిగిపోతున్నారు. విద్యాసంస్థలుకూడను పెరిగిపోతున్నవి. కానీ నిరక్ష్యరాస్యులసంఖ్యకూడను పెరుగుతూనేవున్నది. దీనికి కారణమేమనగా ప్రవేశించిన విద్యార్థులు మొదటి, రెండు మూడు క్లాసులనుండే స్కూలు విడిచి వెళ్ళిపోతున్నారు. విద్యాసంస్థలు వదలిపోతున్నారు. విద్యయందు వారికి యేమాత్రము అభిరుచి అభివృద్ధికావటంలేదు.

**నేడు విద్యారంగము ఎదుర్కొంటున్న అనేక సమస్యలవల్ల దినదినమునకు దిగజారిపోతున్నది**

కారణమేమనగా, విద్యార్థులుంటుంటే అధ్యాపకులులేరు. అధ్యాపకులువుంటే విద్యార్థులు వుండరు. ఏదో కొన్నిరకములైన ఆకర్షణలు పెట్టి విద్యార్థులను విద్యాసంస్థలలో ప్రవేశింపచేసుకుంటున్నారేగానీ విద్యాకర్షణ అనేటువంటిది వారియందు పూర్తిగా శూన్యమై వుంటున్నాది. కారణమేమనగా ప్రభుత్వము పంచవర్ష ప్రణాళికయందు కేవలం ఏడుశాతము ధనమును కేటాయించారు. ఇది ఆరవ ప్రణాళికయందు మూడున్నరశాతము మాత్రమే వుంది. ఫలితంగా విద్యాసంస్థలందు నల్లబల్లలకు, సుద్దముక్కలకుకూడా డబ్బులేకుండా పోతుండాది. Universityలో వైస్‌చాన్సలర్సుయొక్క పరిస్థితులుకూడను, దినదినమునకు దిగజారిపోతున్నాయి. U.G.C చుట్టూ తిరిగితిరిగి తగినంత డబ్బు సకాలమునకు

రాకపోవటంచేత ఉపాధ్యాయులకు జీతాలు లేక, వారి గోలను సహించుకోలేక ఉపకులపతులుకూడను చాలా విరక్తితో తమ పదవీ విరమణ కాలముకొరకు ఎదురు చూస్తున్నారు.

ఈ విధంగా విద్యారంగములో సమస్యలు విరివిగా పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి చక్కబడాలంటే, విద్యాసంస్థలకు ప్రభుత్వముతో యేమాత్రము సంబంధము వుండకుండా వుండాలి. పూర్వము సరస్వతీనిలయాలకు యీ ప్రభుత్వబంధన అనే సంకెళ్లు వుండేవికావు. ఈనాడు ఆ సరస్వతినికూడను ప్రభుత్వ అనుమతులనే సంకెళ్లతో బంధించారు. విద్యా సంస్థలకు స్వాతంత్ర్యము లేకుండాపోయింది. ఈనాడు యేపిల్లవానిని అడిగినా యేమిచేస్తున్నావు అంటే, 'చదువు కొంటున్నాను' అని చక్కని సమాధానము చెపుతున్నాడు. 'చదువు కొంటున్నాను', అనగా 'డబ్బిచ్చి కొంటున్నాను' అని సమాధానం వస్తోంది. ఏ ప్రైవేటు ప్రైమరీస్కూలుకి పోయినాకూడను మొదటి తరగతికి రెండువేలు, రెండవతరగతికి మూడువేలు, యీవిధముగా డబ్బును చెల్లించుకోలేక చాలామంది చదువే విరమించుకుంటున్నారు.

ఈ విధముగా విద్యను అభ్యసించి, దీనివల్ల జగత్తుకుగలిగే వుపకారము యేమిటో అర్థము కావటంలేదు. భౌతికముగా, ధార్మికముగా, వైజ్ఞానికముగా, ఆర్థికముగా ఈ పరిస్థితిని అర్థముచేసుకొనే శక్తిలేక తట్టుకునే శక్తిలేక కృంగిపోతున్నారు. దానిని సరైన విచారణచేసే శక్తి యీ విద్యార్థులకు శూన్యమైపోయింది. ప్రాచీనకాలమందు వుండిన మహర్షులయొక్క తత్వము 'సత్యంవద'. యీనాటి పరిస్థితుల ప్రభావము 'సత్యంవధ'. ఆనాడు సత్యము పలకమని బోధిస్తే యీనాడు సత్యమును చంపుతూవున్నారు. నిత్యజీవితములో మానవునకు యెదురయ్యే సమస్యలు, మరియు వాటిని యెదుర్కోటానికి తగినంత శక్తిసామర్థ్యములు విద్యలో యేమాత్రముకూడను కనుపించటంలేదు. కనుకనే విద్యారంగమనేది దినదినమునకు దిగజారిపోతున్నది. విద్య అవిద్యగా మారిపోతున్నాది. ఈ పరిస్థితులందు విద్యార్థులయొక్క దోషము యేమాత్రము కనుపించటము లేదు.

**విద్యావంతులు గుణశీలురు కావాలి**

srisathyasaivachanamrutam

విద్యార్థులు సమాజమునందు ప్రవేశించి సేవను సల్పటానికి తగిన కృషి చేయాలి. అనేక కష్టములకు గురై విద్యలునేర్పించి యింతటి వున్నతస్థాయికి తీసికొనివచ్చిన తల్లితండ్రులకు యేమాత్రముకూడను కృతజ్ఞత నందించటం లేదు, నేటి విద్యార్థులు. కేవలము పట్టమునందుకొని అదే ఒక విజయమని భావించి, భిక్షాపాత్రగా ధరించి, ప్రతి ఆఫీసుకుపోయి ఉద్యోగం, ఉద్యోగం అని భిక్షమెత్తే తలవ్రాత వీరియందు అధికంగా ఉంటున్నది. విద్యార్థులు తమ కాళ్లమీద తాము నిల్చే స్వశక్తిని సంపాదించుకోవాలి. ఈ స్వయంకృషిద్వారా తమ శీలాన్ని అభివృద్ధిగావించుకోవాలి. ముఖ్యముగా విద్యావంతులు గుణశీలురు కావాలి. కర్మయందు ప్రవేశించి కర్మవీరులు కావాలి. మతాభిమానముకంటే దేశాభిమానము గొప్పదని మనము విశ్వసించాలి. ఈనాడు విద్యార్థులకు కావలసిన రెండు నేత్రములు అవే National character, Individual character. జాతీయతాభావము, వ్యక్తిగతశీలము. ఈనాటి మానవుడు తన Right కి మాత్రమే fight చేస్తున్నాడు. అనగా తనకు యీ వుద్యోగము లభించాలి, తనకు యీ అధికారమున్నది అనే దానికింద మాత్రమే జగడము వేస్తున్నాడుగానీ బాధ్యతలను గుర్తించే చిత్తములు యెక్కడా కనుపించటం లేదు. ఈనాటి విశ్వవిద్యాలయములన్నికూడను పట్టభద్రులను తయారుచేసే కర్మాగారములుగా మారిపోయాయి. ఇంతమాత్రముచేతనే విద్య కానేరదు. ఈ విద్యయందు వివేకము అభివృద్ధిపరచుకొని దేశాభిమానముచేత సమాజములో మనము సేవలు చేయటానికి ప్రయత్నించాలి. ఇది నా మాతృదేశమనే అభిమానమే లేకపోతే వాడు నిజముగా మానవుడే కాదు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అని తన కన్నతల్లిని, యీ మాతృభూమిని రెండింటిని రెండునేత్రములుగా మనము విశ్వసించాలి.

**ఇది నాదు మాతృదేశము**
**ఇది నాదు మాతృభాషని**
**ఎదగొట్టి నుడువనేరని**
**బదికిన జీవి పీనుంగె**

అన్నారు. కనుక మాతృదేశముయొక్క అభిమానము ప్రతివ్యక్తికి అత్యవసరము. అలాంటి

srisathyasaivachanamrutam

అభిమానమును కోల్పోయి విదేశములను అధికముగా ప్రేమిస్తున్నారు. నిజానికి ఏ దేశమును మనము ద్వేషించనక్కరలేదు. కానీ, తన దేశాన్ని తాను వరించటం చాలా అవసరం. ఏదేశమువారు ఆదేశమునందు అభిమానము పెంచుకుని ప్రేమించటం సరైనధర్మము. అట్లుకాక తన దేశాన్ని విస్మరించి, విదేశాన్ని విశ్వసించి మానవత్వాన్ని కోల్పోటము సరైన విద్యాలక్షణముకాదు.

**చదువులేని సంస్కారము, సంస్కారములేని చదువువలన ప్రయోజనము లేదు**

ఈనాటి విద్యావిధానమునందు నైతిక, భౌతిక, ధార్మిక, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక సంపదను పెంపొందించే విద్యను ప్రవేశపెట్టాలి. అనేకత్వమునందున్న యేకత్వమును గుర్తించటానికి ప్రయత్నించాలి. విద్యార్థులారా! కేవలం మీరు డిగ్రీ తీసుకున్నంతమాత్రమున ప్రయోజనములేదు. ఈ డిగ్రీతోపాటు general knowledge, commonsense develop చేసుకోవాలి. మనము చదివిన చదువునకు సంస్కారమునకు చాలా వ్యత్యాసము వుంటున్నాది. చదువులేని సంస్కారముగానీ సంస్కారములేని చదువుగాని ప్రయోజనములేదు. ఈ చదువు, సంస్కారము నెగిటివ్, పాజిటివ్ వంటివి. ఈ రెండింటియొక్క యేకత్వముచేతనే మానవత్వము దివ్యత్వాన్ని పొందుతుంది

తైత్తిరీయ ఉపనిషత్తునందు 'మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ, అతిథిదేవో భవ' అని బోధింపబడింది. అందరియందుకూడను దైవత్వాన్ని విశ్వసించమని బోధిస్తూవచ్చింది. కానీ ఈనాడు విద్యార్థులు తమ తల్లితండ్రులను గౌరవించటంలేదు. గురువులను విశ్వసించటములేదు. దైవభక్తి అసలేలేదు. తనపైన తనకే నమ్మకములేదు. Self confidence లేనివాడు self satisfaction యేరీతిగా అందుకోగలడు? Self satisfaction లేనివాడు self sacrifice యెట్లాచేయగలడు? Self sacrifice చేయలేనివాడు self realisation యెట్లాపొందగలడు? పునాదిలేనిగోడలు, గోడలులేనికప్పు. కప్పులేనియింటిలో మనము నివాసము చేస్తున్నాము. మనకు యేమాత్రము ఆధారము లేదు. ఆత్మవిశ్వాసమునుకూడను కోల్పోతున్నాడు, యీనాటి మానవుడు. క్షణక్షణముకూడను మతిభ్రమణము గావించుకొనుచున్నాడు. సందేహములను మనము



sri sathyasai vachanamrutam

దూరముగానెట్టాలి. విశ్వాసమును పెంచుకోవాలి. దివ్యత్వాన్ని గ్రహించాలి. మానవత్వమనే విద్యను అభ్యసించాలి.

**భగవంతుని బిడ్డలైన మానవులందరూ సోదరసోదరీమణులే!**

చదువు కేవలము పొట్టకూటికోసం కాకూడదు. తన జీవితాన్ని పోషించుకుంటూనే ఇతరులకు ఆదర్శవంతమైన జీవితాన్ని అందించే వ్యక్తిగా తయారుకావాలి, విద్యార్థి.

**పొట్టకోసం విద్యకాదని**
**ప్రజ్ఞకోసం చదువుకొమ్మని**
**చదువు మర్మం తెలిసినట్టి**
**సత్యరూపుడె నిత్యగురువు**
**ప్రేమతత్త్వం ప్రబోధించి**
**మమత సమతను పొందుపరచి**
**మానవత్వం తెలిపినట్టి**
**ప్రేమరూపుడె సత్యగురువు**

ఇలాంటి మమతను, సమత్వాన్ని సరైన మార్గములో అందించే గురువులు మనకు యీనాడు అత్యవసరము. కానీ, సమత మమతలు యీనాడు యెక్కడకూడను కనుపించటం లేదు. తన సోదరులనుకూడను తను సరైనరీతిలో ప్రేమించటం లేదు. Brothers అనే మాటకు సరైన అర్థము యేమిటి? మానవులందరుకూడ మన బ్రదర్సే! కారణమేమనగా అందరు భగవంతుని బిడ్డలే! భగవంతుని బిడ్డలైన ప్రతివారుకూడను సోదరసోదరీమణులే! దీనిని పురస్కరించుకొనియే జీసస్‌కూడ చెప్పాడు. All are one, my dear son! be alike to everyone అన్నాడు. మనము యీ విధమైన తత్త్వాన్ని, విశాలమైన భావాన్ని యేమాత్రము ప్రయత్నపూర్వకముగా సాధించటంలేదు. 'రావాలంటే త్రోవేలేదా, కావాలంటే కరుణేరాదా' అన్నాడు. కనుక, మీరు చెయ్యాలంటే యెంతైనా చేయవచ్చు. ఎన్నో చేయరాని పనులయందు అప్రయత్నముగా మీరు విజయాన్ని సాధిస్తున్నారు. కానీ, చేయవలసిన పనియేమిటో తెలుసుకుని దానియందు శ్రద్ధను అభివృద్ధిపరచటం లేదు. కనుక

sri sathyasai vachanamrutam

చేయవలసిన పనులను, చేయకూడని పనులను మనము చక్కగా విచారించి, నిత్యానిత్య విషయపరిశీలన చేసి, యేది సత్యము, యేది అసత్యము, ఏది చేయతగినది, యేది చేయతగనిది అనే discrimination power పెంచుకోవాలి! అదే బుద్ధి. ఇట్టి పవిత్రమైన బుద్ధిని యీనాడు మనము అభివృద్ధిపరచుకోవాలి. దీనినే గాంధీకూడా చెప్పాడు, 'సబ్‌కో సన్మతి దే భగవాన్' అని. అందరికి మంచి బుద్ధికావాలని.

**ఈనాడు పవిత్రమైన మనోహృదయములు కావాలి**

ఈనాడు మనము ఒక క్రొత్త మతమును అభివృద్ధిపరచనక్కరలేదు. కొత్త విద్యావిధానమును మనము ప్రవేశపెట్టనవసరంలేదు. కొత్త సమాజమును సృష్టించుకోనక్కరలేదు. మంచి పవిత్రమైన మనోహృదయములు కల్గిన స్త్రీ పురుషులు యీనాడు అత్యవసరము. పవిత్రమైన మనోహృదయములు యీనాడు కావాలి. ఈనాడు సంభవించిన సమస్యలు పరిష్కారము చేయటానికి యేవిధములైన ప్రయత్నములు చేసినా ప్రయోజనము వుండదు. మారవలసింది మనిషికాదు. మనసు మారాలి. మనసు మారక, మనిషి మారితే ప్రయోజనము యేమిటి? మన మనస్తత్త్వాన్ని మనము యీనాడు సరైన మార్గములో వుంచుకోవాలి. మనసును స్వేచ్ఛగా వదలిపెడుతున్నారు. మనసుయొక్క వాంఛలను మనము యేమాత్రము ఫాలోచెయ్యరాదు. కారణమేమనగా, మనసు అస్తవ్యస్తముగా పరుగెత్తిపోతుంటాది. దానికి ఒక హద్దులేదు.

**మనసు నాధారముగ గొన్న మానవుండు**
**పశువుకంటెను హీనమై పతనమగును**
**బుద్ధినాధారముగ గొన్న బుధజనుండు**
**పశుపతిగ మారునని పల్కె పర్తివిభుడు**

బుద్ధినాధారము చేసుకోవాలి. ఏదైనా ఒక పనిని చెయ్యాలని మనసు భ్రమించిన తక్షణమే ఆ పనిలో మనము ప్రవేశించకూడదు. బుద్ధికి అప్పచెప్పాలి. అప్పుడు బుద్ధి యిది మంచిదా చెడ్డదా, యిప్పుడుచేయవచ్చునా చేయకూడదా అనే విచారణ సలుపుతుంది. ఆ విచారణయందు నిర్ణయమైన తరువాత మనము పనిలో ప్రవేశించాలి. బుద్ధివుండి

sri sathyasai vachanamrutam

ప్రయోజనమేమిటి, యీ discrimination చేయకుండాపోతే! అడవిలో మల్లెలు పూసి యేమి ఫలము? పంజరములో చిలుక కులికేమి ఫలము? బుద్ధివుండికూడను వినియోగము చేయకపోతే ప్రయోజనమేమిటి? కనుక, మనము బుద్ధిని సరైన మార్గములో ప్రవేశింపజేసి ఆదర్శవంతమైన విద్యార్థిగా రూపొందాలి.

**సమాజము బాగుంటేనే మనము బాగుంటాము**

అందరిని గౌరవించాలి. ఇతరులను ప్రేమించాలి. మన జీవితాన్ని ఆదర్శముగా నిరూపించాలి. స్వార్థము, స్వప్రయోజనము మనలో యేమాత్రము వుండరాదు. మనము సమాజములో వుంటున్నాము. సమాజము బాగుంటేనే మనము బాగుంటాము. సమాజము లేకపోతే మన బ్రతుకు అంతమాత్రమే అవుతుంది. నీ మంచిచెడ్డలంతయు సమాజముపైనే ఆధారపడివుంటున్నాయి. కనుక, నిరంతరము సమాజముయొక్క క్షేమాన్ని, సమాజముయొక్క అభివృద్ధిని ఆశిస్తూవుండాలి. ఇదియే విశాలమైన హృదయము. ఈ పవిత్రమైన భావాలను దినదినము విద్యార్థులయొక్క హృదయమునందు అభివృద్ధిగావించాలి. మనకు మేలుచేసిన వారికి కృతజ్ఞత నందించాలి. నా వుద్దేశ్యము ఉపయోగించని, ప్రవేశపెట్టని జ్ఞానము యెంతవుండినను, దానికంటె అజ్ఞానముతో జీవితమును గడుపటమే చాలా ఉత్తమం. 'పడవేసే గుఱ్ఱముకంటె గాడిదమేల'న్నారు. యీనాటి విద్యలన్ని సద్వినియోగపరచుకొనే విజ్ఞానమే కనుక లేకపోతే, విద్యలు లేకపోవటమే మంచిది!

**చదువులన్నియు చదివి చాలవివేకియై**
**మదిని తన్నెరుగడు మందమతుడు**
**ఎంతచదువు చదివి యేరీతినున్నను**
**హీనుడవగుణంబు మానలేడు**
**తరచి చదువుచదవ తర్కవాదమెకాని**
**పూర్ణజ్ఞానమెపుడు పొందలేడు**
**చదువులన్నియు చదివి చావంగనేటికి**

sri sathyasai vahini vachanamrutam

చావులేని చదువు చదువవలయు
ఎం.ఏ.లు బియ్యేలు యేర్పడి జదివియు
పేరుగాంచిన పెద్దవారలైన
సంపదలుండియు సద్దానపరులౌచు
పుడమి కీర్తినిగన్న పుణ్యులైన
ఆయురారోగ్యములనవరతంబుండి
పరిపూర్ణబలులగు వారలైన
జపములు తపములు సతతంబు సేయుచు
వేదంబులను నేర్చు విప్రులైన
సాటిరారు గుణవంతులకేనాటికైన

**తెల్ల వస్త్రములు ధరించిన హృదయములు తెల్లగానే వుండాలి**

మంచిగుణములు లేక ముక్తి యేరీతిగా లభిస్తుంది? గుణములను మంచిగా పెంచుకోవాలి. కానీ, యీనాడు గుణములన్నీ అధోగతిలోపెట్టి గుడ్డలు మాత్రం మార్చుకుంటున్నాము మనము. తెల్లవస్త్రములు ధరించిన హృదయములు తెల్లగానే వుంటుండాలి. కారణమేమనగా 'అంతర్బహిశ్చతత్సర్వమ్ వ్యాప్య నారాయణస్థితః' వేసుకొనేది మంచి పరిశుద్ధమైన వస్త్రములు. లోపలచూస్తే మాలిన్యమైన గుణములు. కనుక, యీనాడు మనము గుణవంతులుగా తయారుకావాలి. ఆ గుణాన్ని పెంచుకోటానికి తగిన ప్రయత్నము వుంటుండాలి. నీతినీతి అంటే యేమిటి? సరైన నడతయే నీతి. నడతలేని నీతి యెట్లా వస్తుంది? 'నీతిలేని జాతి కోతికంటె పాడు' అన్నారు. సొసైటీలో మనము నీతివంతులుగా నిల్వాలి. బాధితులైనవారి చెంతకుచేరి వారి బాధలు నివారణచేసే సేవలుకూడను మనము చెయ్యాలి. సేవకు మించిన భక్తి, జ్ఞానము మరొకటిలేదు. నీవు వుద్యోగము చేయకపోయినా ఫరవాలేదు. సొసైటీలో నీవు ప్రవేశించి సేవలో పాల్గొను. ఆబుబెన్ ఏడమ్ కథ మీకు తెలుసును. అతను నిరంతరము సమాజసేవ చేసేవాడు. అట్టివారినే దైవము ప్రేమిస్తాడు. నిరంతరము కేవలం లోడింగు, అన్‌లోడింగు; తినటం

sri sathyasaivachanamrutam

కూర్చోటం యిది సోమరత్వాన్ని పెంచుతుంది, మానవత్వాన్ని దూరము చేస్తుంది, దానవత్వములో ప్రవేశింపచేస్తుంది. దేహమిచ్చినందుకు పరోపకారములోపల యీ శరీరాన్ని అంకితము గావించాలి. ఈ విధమైన సేవలలో మనము పాల్గొన్నప్పుడే యీ విద్య పవిత్రమైన మార్గములో అనుభవించినవారమౌతాము.

## ఈనాడు భగవన్నామ స్మరణ చాలా అవసరము

ఈనాడు దేశముయొక్క పరిస్థితులు యేవిధమైన రీతిలో వున్నాయో మీకు తెలియనిదికాదు. భగవన్నామస్మరణ మనకు చాలా అవసరము. ఒక చిన్న ఉదాహరణము, యీనాడు విద్యార్థులు గుర్తించవలసినది. ఒక వస్తువు వున్నదాలేదా అని, మంచిదాకాదా అని చెప్పాలంటే మొట్టమొదట ఆ వస్తువుయొక్క విషయాన్ని చక్కగా విచారించాలి. లేని వస్తువు వున్నదని చెప్పటములో యేమాత్రము అర్థముండదు. వున్న వస్తువును లేదని చెప్పటంలోకూడను యేమాత్రము ఆధారము వుండదు. అయితే వున్నదానిని లేదనటము, లేనిదానిని వున్నదనటము యివి అర్థములేని పదములు. ఇది ఒక టంబ్లరు. దీనికొక రూపనామములున్నాయి. ఇప్పుడు యిక్కడ టంబ్లరు వుందా అంటే లేదని చెప్పవచ్చును. కానీ లేదని చెప్పటానికి యీ టంబ్లరుయొక్క విషయము మనకు తెలిసివుండాలి కదా! యిప్పుడు యీ టంబ్లరు వుంది అని నీవు చెప్పగలవు. వుందని చెప్పటానికి గాని, లేదని చెప్పటానికి మొట్టమొదట యీ టంబ్లరు తత్త్వాన్ని నీవు గుర్తించివుండాలి కదా! అదేవిధముగనే దేవుడు వున్నాడు లేక లేదని చెప్పటానికి దేవుని విషయము నీకు తెలిసివుంటేనే చెప్పటానికి వీలవుతుంది. కనుక, దేవుడు లేడు అనే దాంట్లోకూడను దేవుడున్నట్లుగానే వుండాలి. కారణమేమనగా దేవుడనే విషయము తెలిసినప్పుడేకదా అక్కడ లేకుండా పోవచ్చును. తన తత్వమెరుగడు, తనకు లేకయున్న మనకు లేదా? ఉన్నదానినే లేదంటున్నారు. లేదు, ఉన్నదనేది తెలిసిన తత్త్వమేగాని తెలియనితత్త్వంకాదు. ఈ ఆధునిక విద్యయందు యింగ్లీషులోకూడా చెప్పవచ్చును. There is no God అంటాము. There is మొదలు వచ్చింది. No God తరువాత వచ్చింది. కనుక వున్నదానినే లేదంటున్నాడేగాని లేనిదానిని లేదంటానికి యేమాత్రము అధికారము లేదతనికి. లేనిదానికి లేరని చెప్పటములో

srisathyasaivahinimrutam

అర్థమేలేదుకదా! తాను చూడని దానిని, తాను అనుభవించని దానిని లేదనిగానీ వుందనిగానీ చెప్పటానికి అధికారమేలేదు. కనుక పవిత్రమైన దివ్యతత్త్వానికి మనము చేరాలనుకుంటే నిజమైన భగవత్ తత్త్వాన్ని మనము అభివృద్ధిపరచుకోవాలి.

**మంచికిగాని, చెడుకుగాని మానవుని మనసే కారణము**

నీతినిజాయితీలు మనలో అభివృద్ధిగావాలంటే ఒక్క ఆధ్యాత్మిక మార్గమునందు తప్ప అన్యమార్గమునందు మనకు లభించవు. మనదృష్టి, మనభావముకూడను వుత్తమమైన తత్త్వముపైన ఆధారపడివుంటుండాలి. పశువుగావుండిన యెద్దు భగవత్ చింతనచేసి భగవత్ దృష్టిచేత నందిగా మారిపోయింది. కోతి నిరంతరము నామస్మరణ చేయటంవల్ల పూజనీయమైన హనుమంతునిగా మారిపోయాడు. రాక్షసుడైన ప్రహ్లాదుడు దైవస్వరూపుడుగా మారిపోయాడు. రాయి నాతిగా మారినప్పుడు, మానవుడు మానవుడుగా యెందుకు మారటానికి వీలులేదు? మానవులలోవున్న వికారబుద్ధులే దీనికి కారణం కానీ, యథార్థమైన దైవత్వము కాదు. మంచికిగానీ చెడ్డకుగానీ మానవునియొక్క మనసే కారణము. ఈ మనసు మనకు యెవరైనా చెడ్డవారనుకుంటే అది చెడ్డగానే విశ్వసిస్తుంది. వాడు చెడ్డవాడైనప్పటికి తనకు యిష్టముగావుంటే మంచివానిగానే నిరూపిస్తుంది. ఈ రెండుకూడను యిష్టాయిష్టములతో చేరినవేకానీ ఆ వ్యక్తియొక్క మంచిచెడ్డలుకావు. కలిమి కల్గిననాడు కైలాసపతినైనకూడను ధిక్కరిస్తాడు, మానవుడు. ఒకరికొకరు సన్నిహిత సంబంధబాంధవ్యముండినప్పుడు యెలాంటివైనకూడను మనము మంచిగా భావిస్తాము. అందులోయేమైనా భిన్నభావములు యేర్పడినప్పుడు యెలాంటివైనకూడను, చివరకు మంచినికూడను చెడ్డగానే భావిస్తాము. కనుక, మన యిష్టాయిష్టములతో వుంటున్నాది యిదంతా! కనుక, నిరంతరముకూడను వీటిని పవిత్రమైనవిగా ఉంచుకోవాలి. విద్యార్థులారా! కేవలము విద్యా విషయములందుమాత్రమే మనము ప్రత్యేకమైన మార్గమును అనుసరించక, నిత్యజీవితములోపల, సామాజికమైన వృత్తిలోపల, సహజభావాలను ఆచరించే విధములో వుపయోగించుకోవాలి. మన నిత్యజీవితాన్ని వుపయోగవంతమైన జీవితముగను, ఆదర్శవంతమైన జీవితముగను, పవిత్రమైన

sri sathyasaivachanamrutam

జీవితముగను, విద్యకు తగిన వివేకమును పెంపొందించుకుని తద్వారా మన జీవితము సార్థకము గావించుకోవాలి. ప్రాచీనమైన భారతీయసంస్కృతిని పునరుద్ధరింపచేయటానికి విద్యార్థులందరు కంకణము కట్టుకొని, సమాజసేవలో పాల్గొని, మన Institute యొక్క ఆశయాలను యావత్ భారతదేశమందు అభివృద్ధిగావించటానికి, ప్రచారప్రబోధలు సల్పటానికి విద్యార్థులు కంకణము కట్టుకోవాలని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ మొట్టమొదట మీ తల్లితండ్రులను గౌరవించి నీ blood, నీ food, నీ head వారి giftగా భావించి వారియందు కృతజ్ఞులుగా ఉండాలి, వారిని ప్రసన్నులను గావించాలి, అని కోరుతున్నాను.

**My dear boys!**

**You are flowers in God's garden**
**You are stars in God's sky**
**You must love flowers and stars**
**You are wonderful in God's world**
**You must posses the head of Shankara**
**You must posses the heart of Buddha**
**You must posses the hands of Janakamaharaja**
**Then you are a perfect man.**

**(తేదీ 22-11-1987న పూర్ణచంద్ర సభామంటపములో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam